



# విజయభాను


విశాఖపట్నం, శుక్రవారం 01-09-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 282 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## రెవెన్యూ విభాగంలో విప్లవాత్మకంగా నిర్ణయాలు

### వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్షపై సమీక్ష



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్షపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. దీనిలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. భూ సంస్కరణల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. 'రెవిన్యూ విభాగంలో విప్లవాత్మకంగా తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు తెలియాలి. సమగ్ర భూసర్వే వలన ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై సమాచారాన్ని ప్రజల్లోకి పంపాలి. ప్రజలకు మేలు చేస్తున్న నిర్ణయాలపై ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తోంది. మంచిని మంచిగా చూపించడం ఇష్టం లేక వక్రీకరిస్తోంది. ప్రజలకు మేలు జరుగుతున్న నిర్ణయాలను కూడా వక్రీకరించి ప్రచారం చేస్తోంది. వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది.

చాలా రాష్ట్రాల్లో మండలాలు, తాలూకాల్లో ఒకరిద్దరు సర్వేయర్లు మాత్రమే ఉంటే మన రాష్ట్రంలో ప్రతి గ్రామ సచివాలయంలో కూడా సర్వేయరు ఉన్నారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణ, రికార్డుల్లో స్వచ్ఛత, కచ్చితత్వానికి ఈ వ్యవస్థ చాలా ఉపయోగపడుతోంది. రిజిస్ట్రేషన్ వ్యవస్థను నేరుగా గ్రామ సచివాలయాలకు తీసుకు వస్తున్నాం. ఇప్పటికే కొన్ని గ్రామ సచివాలయాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఇంటిలో నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సాంకేతికతను తీసుకు వస్తున్నాం. ఇన్ని సౌలభ్యాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తుంటే దానిపై తప్పుడు రాతలు, వక్రీకరణలు చేస్తున్నారు. అలాగే భూ వివాదాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మండలాల స్థాయిలో మొబైల్ కోర్టులు కూడా నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలి' అని సీఎం జగన్ సూచించారు.

## ముగిసిన అమర్‌నాథ్ యాత్ర..

### మంచు లింగాన్ని దర్శించుకున్న 4.4లక్షల భక్తులు



శ్రీనగర్: హిమాలయాల్లో రెండు నెలలపాటు సాగే 'అమర్‌నాథ్ యాత్ర' ముగిసింది. మంచుకొండల్లో కొలువుదీరే హిమలింగాన్ని ఈ ఏడాది 4.4లక్షల మంది దర్శించుకున్నారు. 62 రోజులపాటు సాగిన ఈ యాత్ర గురువారంతో ముగిసినట్లు అధికారులు పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈసారి కూడా అమర్‌నాథ్ యాత్ర ప్రశాంతంగా కొనసాగిందన్నారు.

దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో వెలిసే మంచులింగం యాత్ర జులై 1న మొదలైంది. అనంతనాగ్ జిల్లాలోని 48 కి.మీ. పొడవైన నునవాన్-పహల్గామ్ మార్గంతో పాటు గందేర్బల్ జిల్లాలోని 14 కి.మీ పొడవైన బల్తల్ మార్గంలో సాగిన ఈ యాత్రలో 4.45లక్షల మంది పాల్గొని శివలింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. 62 రోజులపాటు సాగిన ఈ యాత్ర క్రమంలో.. మొత్తం 48మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఇందులో యాత్రికులు, సేవకులు ఉన్నారని చెప్పారు. వాతావరణ

తరువాయి 2లో..

## ప్రజల గొంతుకగా 'యువగళం'

### చంద్రబాబు అభినందనలు



అమరావతి, (విజయభాను న్యూస్) : యువత గళం నుంచి ప్రజల గొంతుకగా యువగళం ఎదిగిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర 200వ రోజుకు చేరిన సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. నారా లోకేశ్, యువగళం బృందానికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన మంచి పనిని కొనసాగించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. జనవరి 27న మొదలైన ఈ యాత్ర ఇప్పటివరకు 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,710 కి.మీ. పూర్తిచేసుకుంది. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా గురువారం అన్ని నియోజకవర్గాల్లో మూడు కి.మీ. మేర సంఘీభావ పాదయాత్రలు నిర్వహించాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గంలో తెదేపా శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. నవులూరు గ్రామం నుంచి

తరువాయి 2లో..

## వైయస్సార్ వర్ధంతి రోజున వైకాపా నూతన కార్యాలయం ప్రారంభం

### కార్యాలయ ప్రారంభం అనంతరం వైయస్సార్ కు ఘన నివాళులు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : సెప్టెంబర్ రెండవ తేదీమహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మధురవాడలో నూతనంగా నిర్మిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మహానేతకు నివాళులర్పించడం జరుగుతుందని నగర వైకాపా అధ్యక్షుడు కోలా గురువులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, సమన్వయకర్తలు, మేయర్,డిప్యూటీ మేయర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,కార్పొరేటర్లు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్చార్జిలు వార్డ్ కార్పొరేటర్లు, పార్టీ జిల్లా నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కోరారు.

## సోదర బంధానికి ప్రతీక రక్షాబంధన్

### - జీవీఎంసీ కమిషనర్ కు రాఖీ కట్టిన మేయర్



విశాఖపట్నం(విజయభాను న్యూస్): మహా విశాఖపట్నం నగర పాల సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైయస్సార్సీపి ఫోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు లకు రాఖీ కట్టి తన సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి చిహ్నం రాఖీ పండుగని, సోదరి సోదరుల మధ్య ప్రేమానురాగాలకు బంధాన్ని దృఢపరిచేదే రాఖీ పండుగ అన్నారు. నిరంతరం ప్రజాసేవలో అందరం కలసి ఒకే కుటుంబంలా పనిచేయడం జరుగుతుందన్నారు.

## గంగవరం పోర్టు కార్మికుల సమస్యకు పరిష్కారం

- సెప్టెంబరు 1 నుండి కార్మికులు విధులకు హాజరు
- ప్రజల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం
- ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** గత రెండు నెలలుగా గంగవరం పోర్టు కార్మికులు తమ సమస్యలపై చేస్తున్న ఆందోళన పరిష్కరించడం జరిగిందని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రాథమిక వసతులు, వాణిజ్యం మరియు ఐటి శాఖా మాత్యులు గుడివాడ అమర్ నాథ్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పోర్టు కార్మికుల నాయకులతో చర్చించిన తదుపరి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ గంగవరం పోర్టులో 509 మంది కార్మికులు గడచిన రెండు నెలలుగా చేపట్టిన ఆందోళనకు యాజమాన్యంతో పాటు అఖిల పక్ష సమావేశం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన సమావేశంలో ఆందోళన చేస్తూ విధుల నుండి యాజమాన్యం సస్పెండ్ చేసిన 5గురు కార్మికులను ఎటువంటి కండిషన్ లు లేకుండా తిరిగి విధులలోకి తీసుకోవడం జరుగుతుందని అదే విదంగా ప్రమాదంలో మరణించిన కార్మికులకు గతంలో 5లక్షల ఎక్స్ గ్రేసియా ఉండేదని దానిని 25 లక్షలకు

తరువాయి 2లో..






## శ్రీవారి బ్రహ్మోత్సవాలపై సమీక్ష..



తిరుమల, **(విజయభాను న్యూస్) :** అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాలకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని తితిదే ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సౌకర్యం కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, తితిదేలోని అన్ని విభాగాల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈవో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "సెప్టెంబర్ 18 నుంచి 26 వరకు సాలకట్ల, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. సెప్టెంబరు 18న శ్రీవారికి సీఎం జగన్ పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. ఉత్సవాల సందర్భంగా బ్రేక్ దర్శనాల సిఫారసు లేఖలు స్వీకరించం. స్వయంగా వచ్చే ప్రముఖులను మాత్రమే అనుమతిస్తాం. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేశాం.

శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యి మంది చొప్పున బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తాం. వీరికి ఉచిత రవాణా, భోజనం, బస కల్పిస్తాం. భక్తుల భద్రత దృష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ రోజు ఘాట్ రోడ్‌లో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశాం. అటవీ శాఖ తిరిగి ఆదేశాలు జారీ చేసే వరకు నడక మార్గాల్లో ఇప్పుడున్న నిబంధనలు కొనసాగుతాయి" అని ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు.

## రూ. 7 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం నగర పంచాయతీ పరిధిలోని డోలపేట గ్రామంలో మున్సిపల్ 15 వ ఆర్థిక సంఘ నిధుల నుంచి రూ. 7 లక్షలు అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం రాజాం కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ లు శంకుస్థాపన చేశారు. వేగంగా పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. రాజాంలో అన్ని వార్డుల అభివృద్ధికి, మౌళికవసతులు కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, పాలవలస గోపి, గోకవలస బాబురావు, దూబ గోపాలరావు, పాలవలస దవళేశ్వరరావు, వంజరాపు విజయ్ కుమార్ , పిట్ట జగదీశ్వర రావు, తోట తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల జీతాలు పెంచాలి



రాజాం (విజయభాను న్యూస్) : రాఖీ పండగ కానుకగా అంగన్వాడీలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచి,గ్రాట్యూటీ అమలు చేయాలని కోరుతూ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కంబాల జోగులుకు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వినతిపత్రం అందించారు. గురువారం రాజాంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ ,రామ్మూర్తి నాయుడు తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు ఈ వినతిపత్రం అందజేశారు. అనంతరం రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చెయ్యాలని అనేక ఏళ్లుగా పోరాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను అనేక రెట్లు పెరిగాయి. కాని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజాం ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బి,ఉమా కుమారి, విజయకుమా రీ , పార్వతి,పుణ్యవతి ,హైమవతి, శ్రీదేవి ,నిర్మల ,పుష్పవతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకున్న సందర్భంగా
### భీమిలి టీడీపీ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో సంబరాలు




భీమునిపట్నం : విజయభాను న్యూస్ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకున్న సందర్భంగా గురువారం భీమిలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. భీమిలి టీడీపీ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు తెలుగుదేశం నేతలు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని సందడి చేసారు.అందరి కేరింతల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకోపాలనపై సమరభేరి మోగిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర 2700 కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. అన్నివర్గాల తో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో భరోసా కల్పిస్తూ లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష ఆదరణ లబిస్తోందన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకునే చర్యలు వివరిస్తూ,ప్రజలు చెబుతున్న సమస్యలు సావధానంగా వింటూ,భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వివరిస్తూ ముందుకు సాగుతున్న లోకేష్ పాదయాత్ర వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తోందన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని వ్యాఖ్యానించారు. టి డి పి కార్యాలయం నుండి అమ్మవారి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో టి డీ పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు జి వి ఎం సీ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి , భీమిలీ రూరల్ మండల టి డి పి అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలీ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి, ఒకటవ వార్డ్ టి డి పి అధ్యక్షత తమ్మిన సూరిబాబు, విశాఖ టి డీ పీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయ వెంకటరమణ నియోజవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్. ఒకటవ వార్డ్ యువత అధ్యక్షులు గరె సదానంద, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన, పతివాడ రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరన



భీమునిపట్నం.: విజయభాను న్యూస్. భీమిలీ మండలం తాటితూరు గ్రామంలో సెప్టెంబర్ 06 నుండి 16వ తేదీ వరకు జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక ని భీమిలి జెడ్ పి టి డి గాడు వెంకటప్పడు ఎం పి పి వాసురాజు లు గురువారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తాటితూరు సర్పంచ్ సిరిగుడి సంతోషి ఈశ్వరరావు శింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ కనకల గొలుసు అప్పలనాయుడు త్రైత సిద్ధాంత ప్రబోధాసేవాసమితి ఇందూజ్ఞానవేదిక సభ్యులు బి రావణ అక్షయ్,బాలకృష్ణ, గణేష్ ,రమణ, రాజు,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో మాజీ మంత్రి బండారు



పరవాడ : పరవాడ గ్రామ ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండుగ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యనారాయణ మూర్తి , మాజీ జడ్పిటిసి పైల జగన్నాథ రావు , మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు గారు,పరవాడ మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు (మాస్టారు),బండారు సత్యనారాయణ,అనకాపల్లి జిల్లా సంకృతిక విభాగ అధికార ప్రతినిధి పైల రామచంద్ర రావు , తెలుగుదేశం పార్టీ నాయకులు పైల బుజ్జి,పైల కృష్ణ,పరవాడ తెలుగు యువత అద్యక్యుడు పైల చిన్న అక్కునాయుడు గారు, చుక్క వెంకట్ రావు గారు మరియు మరిడిమాంబ యూత్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వ హించారు... ఈ సందర్భంగా సాయంత్రం ఏర్పాటుచేసిన పలు సంస్కృతి కార్యక్రమాలను ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నరు.

## కరాటే పోటీల్లో రాజాం విద్యార్థులు ప్రతిభ



రాజాం (విజయభాను న్యూస్) : కరాటే పోటీల్లో రాజాం పట్టణానికి చెందిన విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. ఆగష్టు 27న కొత్తవలస ఎన్జీఓ కార్యాలయంలో కరాటే పోటీలు నిర్వహించారు ఆ పోటీల్లో రాజాం సన్ స్కూల్ థర్డ్ క్లాస్ కు చెందిన జొన్నాడ లితీస్ ఫస్ట్ ప్లేస్ సంపాదించాడు. ఈ సందర్భంగా గురువారం సన్ స్కూల్లో లితీష్ ను స్కూల్ ప్రిన్సిపాల్ వై భారతి మె మొంట్ ఇచ్చి సత్కరించారు.

## అక్క,చెల్లమ్మలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు

### - రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు



రాజాం (విజయభాను న్యూస్) : రక్షాబంధన్ సందర్భంగా రాజాం నియోజకవర్గ అక్క,చెల్లమ్మలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు గురువారం రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెల్లు, అక్క తమ్ముళ్లు అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండగని అన్నారు. కుటుంబ బాంధవ్యాలకు ప్రాధాన్యమిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి రక్షాబంధన్ ఆనందకరమైన పండగని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పలువురు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు, రాజాం జెడ్పీటీసీ బండి.నర్సింహులు, రూరల్ కన్వీనర్ లావేటి.రాజగోపాల్ నాయుడు, వైస్ ఎంపీపీ లు యాలాల.వెంకటేష్, నక్క.వర్షిణి లు పాల్గొన్నారు.

## ముగిసిన అమర్‌నాథ్ యాత్ర..

సంబంధిత, సాధారణ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

మహంత్ దీపేంద్ర గిరి నేతృత్వంలో సాధువులు, యాత్రికులు పెహల్గామ్ నుంచి 42కి.మీ దూరం నడిచి అమర్‌నాథ్‌కు చేరుకున్నారు. అనంతరం చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతేడాది 3.65లక్షల మంది అమర్‌నాథ్ శివలింగాన్ని దర్శించుకోగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 4.4లక్షలకు చేరుకోవడం గమనార్హం.

## గంగవరం పోర్టు కార్మికుల సమస్యకు పరిష్కారం

చెల్లించేలా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. 2024 ఏప్రిల్ 1వ తేదిన మంజూరు చేసే వార్షిక ఇంక్రిమెంట్ తో పాటు అదనంగా రూ. 1500/- లు చెల్లించుటకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. కార్మికులకు హెల్త్ పరంగా మెడికవర్, కేర్, అపోలో మరియు గాయిత్రి విద్యా పరిషత్ వంటి నాలుగు కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొనేలా హెల్త్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే 10 నుండి 15 రోజులలో రూ 10,000/- బోనస్ గా చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆందోళన చేపడుతున్న కార్మికులకు పై అంశాలకు సంబందించి వ్రాత పూర్వకంగా ప్రోసీడింగ్ రూపంలో రేపు ఉదయం అందజేయడం జరుగుతుందని అన్నారు. రేపటి నుండి విధులకు హాజరవుతున్నందుకు కార్మికులకు అభినందిస్తూ ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వమన్నారు.

ఈ సమావేశంలో డా.ఎ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ సి.ఎం .త్రివిక్రమవర్మ, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, డి.సి.పి ఆనందకుమార్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి హూసేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకగా 'యువగళం'

యర్రబాలెం వరకు సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మొదలుపెట్టిన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. తెదేపా మేనిఫేస్టోలో పొందుపరిచిన హామీల ప్లకార్డులను ప్రదర్శిస్తూ పాదయాత్ర చేశారు.

## పౌరహక్కుల దినోత్సవం లో పలు సమస్యలు

- పరిష్కారానికి పట్టుబట్టారు డివిఎంసి సభ్యులు ఎం అప్పలరాజు
- పరిష్కారానికి చొరవ చూపుతామన్న మండల స్థాయి అధికారులు



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : దళిత కాలనీలో సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు కోరారు. గురువారం నర్సీపట్నం మండలం గబ్బాడ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. గ్రామంలో రెండు సంవత్సరాలగా తనకు రేషన్ అందడం లేదని, అర్హులైన వారికి ఇల్లు మంజూరు కాలేదని, మంచినీటి సమస్య పరిష్కరించాలని, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకున్నారు. దళిత సేవా పరిరక్షణ (డి.ఎస్.పి) జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, తహశీల్దార్ అన్నాజీ రావు, ఎంపీడీవో జయ మాధవి, రూరల్ పోలీసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విఆర్ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంపిటిసి తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకాపా వైఫల్యాలే టీడీపీకి శ్రీరామరక్ష

- రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం అవసరం ఉంది
- యువగళం 200 రోజులకు సంఘీభావంగా ఉత్తరంలో పాదయాత్ర



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్):రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక వారు అవలంబిస్తున్న వైఫల్యమే టిడిపికి శ్రీరామరక్ష అని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు పేర్కొన్నారు. యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల వరకు ఉత్తర ఇన్చార్జి చిక్కాల విజయం బాబు సారథ్యంలో అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ వద్దనుండి తాటిచెట్ల పాలెం వరకు సంఘీభావ పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఈ రాష్ట్ర ప్రజలు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని వాటిని తెలుసుకోవడానికి లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని తద్వారా పాదయాత్రలో ప్రజల సాధకబాధకాలు తెలుసుకొని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగానే ఆ కష్టాలన్నీ తీర్చడానికి తెలుగుదేశం పార్టీ సన్నద్ధమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో బోరు ఏర్పాటు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డు పరిధి పీఎంపాలెం లోగల హిందూ స్మశాన వాటికలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గురువారం భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ ముత్తం శెట్టి ప్రియాంక ఆదేశాలతో జీవీఎంసీ నిధులతో బోరు ఏర్పాటు చేసారు. గతంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు అవంతి దృష్టికి తీసుకురావడంతో స్పందించి బోరు ఏర్పాటు చెయ్యడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో. ఆరో వార్డు అధ్యక్షులు బొట్టఅప్పలరాజు జనరల్ సెక్రెటరీ పోతిన ప్రసాద్ 47. సచివాలయం కన్వీనర్లుమరియు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రుల రాట ప్రతిష్టామహెూత్సవం



ములగాడ ( విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజక వర్గం 62వ వార్డులో వీఎస్ వెల్ఫేర్ అసోసియేషన్, అధినేత ఆడారి నాగరాజు ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు మహెూత్సవం రాట ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకాష్ నగర్ రోడ్డు సమీపాన కాలీ ప్రదేశంవద్ద గణపతి ఉత్సవ రాటను ప్రతిష్టించడానికి శ్రీకారం చుట్టారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ నెంబర్ 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, వినాయక అసోసియేషన్ సంఘం సభ్యులు ఆడారి నాగరాజు స్థానిక మహిళలు చేతుల మీదుగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడు ఆడారి నాగరాజు మాట్లాడుతూ ప్రతి యేటా బాల గణపతి నవరాత్రుల పేరుట తొమ్మిది రోజులు గణేష్ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సభ్యులు వైసీపీ నాయకులు పీలా అనంత్, మాధవీ, గలగళ్ళ లక్ష్మణరావు, కామేశ్వరరావు, నక్కా సూర్యనారాయణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరవాడ మరిడిమాంబ అమ్మవారి పండగ

### అమ్మవారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే అన్నము రెడ్డి



పరవాడ:-పరవాడ గ్రామంలో గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహెూత్సవ సందర్భంగా ఆలయం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు ఎమ్మెల్యే కి సాదర స్వాగతం పలికి , ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందచేసారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజ లందరికీ ఉండి అష్ట ఐశ్వర్యాల తో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సి ఈ సి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామరావు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ చెల్లా కనకరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు వర్రీ పైడం నాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు,పైల పైడం నాయుడు,గండి వాసు, ఆలయ కమిటీ సభ్యులు చుక్క వెంకటరావు, దేముడు బాబు, ఎమ్ ఎమ్ యూత్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానంలో

# శ్రీ చక్రనవవర్ణార్చన,లక్ష్మీహెూమం



పూర్ణమార్కెట్ (విజయభాను న్యూస్): శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ చక్రనవవర్ణార్చన మరియు లక్ష్మీహెూమం ప్రత్యేక పూజ గురువారం ఉదయం. 7.00 గం..ల నుండి 11.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో ఏడుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ నెల పౌర్ణమి రోజున నిర్వహించబడును. పూజ రుసుము రూ.2,516/-లు చెల్లించిన యెడల వారితరపున దంపతులను ఈ ప్రత్యేక పూజకు అనుమతించబడును ఈ పూజకు కావలసిన పూజా సామాగ్రిని దేవస్థానం వారే సమకూర్చేదరని కార్యనిర్వహణాధికారిణి కె శిరీష పేర్కొన్నారు.

శ్రావణమాసం ప్రత్యేక కుంకుమ పూజలు

ఉతరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, జగత్ జననీ, లోక కళ్యాణి అష్టైశ్వర్య ప్రదాయని అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానములో శ్రావణ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరమువలె ఈ సంవత్సరము కూడా శ్రీ అమ్మవారి దేవస్థానములో నిర్వహించబడు "శ్రావణమాసం ప్రత్యేక కుంకుమ పూజలు" మరియు "లక్ష్మీహెూమం" శ్రావణమాసం నెలరోజులు అనగా 17-8-2023 నుండి 15-09-2023 వరకు శాస్త్రోక్తంగా నిర్వహించబడును. ఈ పూజ రుసుము రూ.400/-ఒక టిక్కెట్టు పై ఇద్దరిని అనుమతించబడును. ఈ పూజలో ఈ రోజు అనగా తేది.31-08-2023 న 45 మంది ఉభయదాతలు పాల్గొన్నారు.

సహస్ర తులసి పూజ

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి లక్ష్మీవారం నిర్వహించు సహస్ర తులసి పూజ నేటి ఉదయం: 09.00 గంటలకు నిర్వహించబడినది. ఈ పూజ రుసుము రూ. 1500/-లు. పంచామృతాభిషేకం....

నేటి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పంచామృతాభిషేకం సేవలో 28 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ. 1000/-పై ప్రత్యేక పూజను పరోక్ష పద్దతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, IFSC కోడ్ UBIN 0806081లో చెల్లించవచ్చును.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిణి కె. శిరీష, ఛైర్మన్ కొల్లి సింహాచలం మరియు ధర్మకర్త మండలి సభ్యులు బి.సత్యరూపవాణి, ఏం.ధనలత, బి.అనురాధ, ఎన్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్. సురేష్ మరియు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వర రావు పాల్గొన్నారు.



## కొత్త రిజిస్ట్రేషన్ విధానంవల్ల లీగల్ సమస్యలు ఉత్పన్నమవుతాయి

- దస్తావేజు లేఖరుల తోపాటు ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోతారు
- సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసిన దస్తావేజు లేఖరుల సంఘం



జగదాంబ జంక్షన్ (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2 .0 విధానాన్ని నిలిపివేయాలని, దీనివల్ల దస్తావేజు లేఖరుల తోపాటు ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోతారని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు ఎస్ హెచ్ వి. రామకృష్ణ, అక్కిరెడ్డి త్రినాథ్, అన్నారు. గురువారం సూపర్ బజార్ వద్ద గల సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ పేరుతో రెండో రోజు కూడా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కొత్త విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్ లతో పాటు ప్రజలు కూడా నష్టపోయే అవకాశం ఉందన్నారు. అనేక లీగల్ సమస్యలు ఉత్పన్నమవుతాయి అన్నారు. దీని వల్ల అనేక ఇబ్బందులు వస్తాయని, రుణాలు, వారసత్వ విషయంలో కూడా సమస్యలు ఏర్పడతాయన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ కొత్త విధానాన్ని నిలిపివేసి యదవదిగా పాత విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ చంద్రశేఖర్, మురళీకృష్ణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంకెలపాలెం డాక్యుమెంట్ రైటర్స్ పెన్ డౌన్



పరవాడ :- డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ విధానం ద్వారా తమ జీవన భృతి దెబ్బతింటుందంటూ నేడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా లంకెలపాలెం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద లంకెలపాలెం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కొత్త విధానం ద్వారా తమ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారే స్వయంగా డాక్యుమెంట్ రూపొందించుకోవాలి. దీనికోసం రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్ కి వెళ్లి దరఖాస్తు చేసుకోవడానికి లాగిన్ కావాలి. వీటన్నిటిపై ఎంతమంది ప్రజలకు ఎటువంటి అవగాహన ఉంటుంది అనేది ప్రశ్న. డాక్యుమెంట్ రైటర్స్ రూపొందించే డాక్యుమెంట్లో ఆస్తి తమకు ఎలా వచ్చిందన్న స్వభావం సమగ్రంగా ఉంటుంది. ఆన్లైన్ డాక్యుమెంట్లో అమ్మిన వ్యక్తి, కొన్న వ్యక్తి వివరాలు, విస్తీర్ణం, సర్వే నెంబరు ,హద్దులు వంటివి మాత్రమే ఉంటాయి స్వభావం ఆస్తి మూలాలకు సంబంధించిన వివరాలు లేకపోవడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయనేది కొంతమంది ప్రజల వాదన. ఏది ఏమైనా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకపోగా, దస్తావేజు లేఖరులుగా ఎన్నో ఏళ్లుగా జీవనం గడుపుతున్న తమ వృత్తికి ఈ కొత్త విధానం ఆటంకం కలిగిస్తుంది అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విధానాన్ని సవరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు డిమాండ్ చేస్తున్నారు. లంకెలపాలెం లో జరిగిన ఈ కార్యక్రమంలో బొగ్గారపు నవీన్ కుమార్, బమిడపాటి వరప్రసాద్, బాలాజీ, ఎస్ శంకర్రావు, ఎం హేమలతా దేవి, ఎన్ఆర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# భీమిలి లో ధస్తావేజు లేఖర్ల రెండవ రోజు పెన్ డౌన్



భీమునిపట్నం : విజయభాను న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ప్రైమ్ 2 విధానం వల్ల తలెత్తే ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం వారి సూచన మేరకు భీమిలి లో దస్తావేజు లేఖరులు రెండ వ రోజు. పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని, ప్రజలకు నష్టం కలిగించే, ప్రజలు ఏమాత్రం కోరుకోని లోప భూయిష్టంగా ఉన్న లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకాశం ఉన్న ఒరిజినల్ డిజిటల్ దస్తావేజులు డౌన్లోడ్ చేసుకొని అదే ఒరిజినల్ దస్తావేజులుగా చలామణి అయ్యేటట్లు నూతనంగా అమలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు . కొత్త విధానం కి స్వస్తి పలికి పాత పద్ధతి లో చేయాలని డిమాండ్ చేశారు . కొత్త విధానం వలన ఎంతో మంది కి ఉపాది లేకుండా పోతోందని వారు అన్నారు దీనికి నిరసనగా రాష్ట్రమంతా దస్తావేజు లేఖర్లు ఈ పెన్ డౌన్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిదం వెంకట శేషగిరి రావు, బేతా లక్ష్మీ, జి.కామేశ్వరరావు, భాను,సాయి ,శ్రీను ,సుబ్రహ్మణ్యం,గోవింద్ వాసు, ప్రతాప్, నాగేంద్ర,ధనరాజ్,సంతోష్ గణేష్ లు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పండుగ రక్షాబంధన్

### - జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు



విశాఖపట్నం, ( విజయభాను న్యూస్) : సాంప్రదాయ పండుగ రక్షాబంధన్ అని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో రాఖీ పండుగ సందర్భంగా ప్రజాపతి బ్రహ్మకుమారీస్ బి కే రామేశ్వరి అదనపు కమిషనర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమము తప్పకుండా అన్ని పండుగలు నిర్వహించడం బ్రహ్మకుమారిస్ ప్రత్యేకతని, ఇలా చేయడం వలన ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందితుందని పేర్కొన్నారు. అనునిత్యం దైవ సేవ, ప్రజాసేవలో ఉన్న బ్రహ్మకుమారిస్ ఆశీర్వాదం ఎంతో మంచిది అన్నారు. అలాగే అన్నాచెల్లెలు, అక్కాతమ్ముడు అనురాగానికి చిహ్నం రాఖీ పండుగ అని తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## కాలుష్యం కాటు

రాజధాని నగరం ఢిల్లీతో పాటు, దేశ వ్యాప్తంగా పెరుగుతున్న వాయు కాలుష్యంపై తాజాగా విడుదలైన నివేదిక కలవరపాటుకు గురిచేస్తోంది. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ నిలిచింది. కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవితకాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ చేసిన హెచ్చరిక దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలను మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో వెలవెలబోతున్నాయి. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. మన మహానగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతల మౌతున్నాయి. తామెంత ప్రమాదకర పరిస్థితుల్లో మనుగడ సాగిస్తున్నామో ఆ ప్రాంతాలలో నివసించే ప్రజానీకంలో అత్యధిక మందికి కనీస అవగాహన కూడా లేకపోవడం దురదృష్టకరం.

ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారుతున్న వాయుకాలుష్యంపై ఈ తరహా హెచ్చరికలు రావడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా 1650 నగరాల్లో చేసిన అధ్యయనంలోనూ, అదే నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రపంచంలోని ఏడు వేల నగరాల్లో చేసిన పరిశీలనలోనూ వాయుకాలుష్యంలో ఢిల్లీ నగరమే అగ్రస్థానంలో ఉన్నట్లు తేలింది. దేశంలోని మిగిలిన నగరాల్లోనూ కొంచెం అటుఇటూగా తాజా నివేదికలోని పరిస్థితులే ఉన్నట్లు ఆ ఏడాది, అంతకుముందు రెండు మూడు సంవత్సరాల్లో చేసిన అధ్యయనాల్లో తేలింది. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ఏటా 20 లక్షల మంది ప్రజానీకం వాయు కాలుష్యం కారణంగా వచ్చే వివిధ రకాల వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. డబ్ల్యుహెచ్ఓ గణాంకాల ప్రకారం దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా వంటి వాటి కారణంగా చోటుచేసుకుంటున్న మరణాల సంఖ్య మన దేశంలోనే అత్యధికం. వాయు కాలుష్యం కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వానంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్‌మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో పెద్దగా స్పందన రాలేదనడానికి ఆ తరువాత కూడా ఢిల్లీతో పాటు దేశమంతా వాయుకాలుష్యం పెరుగుతుండటమే నిదర్శనం.

వ్యక్తిగత వాహనాల వినియోగం దేశ వ్యాప్తంగా ఏడాదికేడాదికి పెరుగుతోంది. ఫలితంగా వాయు కాలుష్యం పెద్దఎత్తున పెరుగుతోంది. దీనిని అరికట్టడానికి సరి,బేసి నంబర్ల వాహనాలను రోజువిడిచి రోజు రోడ్లమీదకు అనుమతించాలన్న ఢిల్లీ ప్రభుత్వ ప్రయత్నం ఫలించలేదు. ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల చెట్లు కొట్టి వేయడం, పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న పరిశ్రమలు కాలుష్యానికి కారణమౌతున్నాయి. పరిశ్రమల్లో కాలుష్యానికి తీసుకోవాల్సిన చర్యలు అమలు కాకపోవడంతో వాయు కాలుష్యంతో పాటు యమునా నది కూడా పెద్ద ఎత్తున కాలుష్యం బారిన పడుతోంది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి రైతాంగాన్ని, వారు తగలబెడుతున్న గడ్డిని ఈ దుస్థితికి కారణంగా చిత్రీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించిన సంవత్సరాలలో వ్యవసాయం మినహా మిగిలిన అన్ని రంగాలు మూతపడిన సంగతి తెలిసిందే, ఆ సమయంలో ఢిల్లీతో పాటు దేశ వ్యాప్తంగా కాలుష్యం తగ్గినట్టు నిర్ధారణ కావడం గమనార్హం. ప్రభుత్వాలకు పజారోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా మెరుగుపరచాలి. పరిశ్రమల్లోనూ, నిర్మాణ పనుల వద్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే వాయు, జల కాలుష్యాల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

# చంద్రయాన్ -3 సక్సెస్.. ఇస్రో చీఫ్‌కు ఇండిగో అపూర్వ స్వాగతం..




140 కోట్ల మంది ఆకాంక్షలను నెరవేరుస్తూ ఆగస్టు 23న చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగిడి చరిత్ర సృష్టించింది. శాస్త్రవేత్తల కృషికి ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను.. చంద్రుడితో మీ పేరు కూడా ముడిపడి ఉందంటూ ప్రత్యేకంగా మోదీ పొగిడిన విషయం తెలిసిందే.. తాజాగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇండిగో విమానం ఎక్కిన వీడియోను సిబ్బంది పంచుకోగా నెట్టింట వైరల్ గా మారింది.

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం ఇండిగో విమానంలో ప్రయాణించారు. దీంతో విమానం టేకాఫ్‌కు ముందు ఆయనను గౌరవిస్తూ సిబ్బంది ప్రత్యేక అనౌన్స్‌మెంట్ చేశారు. 'ఈ రోజు విమానంలో మనతో పాటు ప్రత్యేక వ్యక్తి కూడా ఉన్నారు. మీరు బోర్డులో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. మీకు సేవలందించే అవకాశం రావడం విశేషంగా భావిస్తున్నాం. దేశం గర్వపడేలా చేసినందుకు ధన్యవాదాలు' అంటూ ప్రయాణికులంతా చప్పట్లతో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ హొస్టెస్ ఆయనకు ఫుడ్ ట్రేతో పాటు ఒక గ్రీటింగ్ కార్డును అందించింది. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

సోదర, సోదరీమణులకు ప్రత్యేకమైన పండగంటే రాఖీనే.. కానీ బిజీ ప్రపంచంలో ఉద్యోగ రీత్యా దూరంగా ఉన్న ఎంతో మంది తోబుట్టువులు రాఖీ పండగను జరుపుకోలేకపోతున్నారు. కానీ ఇక్కడ ఒక అక్క, తమ్ముడి జంట రాఖీ పండగను విమానంలో జరుపుకునే అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఇండిగో తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది 'ఎంత ఎత్తులో ఉన్న తోబుట్టువులకు ఈ రోజు ప్రత్యేకం' అని రాసుకొచ్చింది.

వీడియోలో విమానం టేకాఫ్ అయ్యేముందు ఇండిగో సిబ్బంది శుభ ప్రయాణీకులకు ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ చేసింది. 'ఉద్యోగ్య రీత్యా దూరంగా ఉండటం వల్ల మేము కొన్ని పండగలు జరుపుకోలేకపోయాం. కానీ ఈ రోజు నాకు మా సోదరుడికి ప్రత్యేకమైన రోజు. చాలా ఏళ్ల తర్వాత కలిసి రక్షాబంధన్ జరుపుకుంటున్నాం' అంటూ తన సోదరుడు కెప్టెన్ గౌరవ్‌కు రాఖీ కట్టింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# సెప్టెంబర్‌లో పార్లమెంట్ ప్రత్యేక భేటీ.. అజెండాపై సస్పెన్స్

దిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఐదు రోజులపాటు జరగనున్నాయి. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఈ సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. జీ20 సదస్సు ముగిసిన తర్వాత జరిగే ఈ సమావేశాల అజెండా ఏంటనే విషయంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదు. 'పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబర్ 18 నుంచి 22వరకు ఐదు రోజులపాటు జరగనున్నాయి. అమృత్ కాల్ వేళ ఈ పార్లమెంటు సమావేశాల్లో చర్చలు ఫలప్రదంగా జరగాలని ఆశిస్తున్నాం' అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ప్రస్తుత 17వ లోక్‌సభ.. 13వసారి సమావేశమవుతుండగా రాజ్యసభకు మాత్రం ఇది 261వ సమావేశం.

# మనస్థాపంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ మనస్థాపంతో ఉరిపోసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన భీమిలి మండలం లో జరిగింది. భీమిలి మండలం లోని సింగనబంద కు చెందిన శీర అప్పారావు(41) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. అయితే వీరికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. అయితే వీళ్ళ అమ్మాయికి ఈ మధ్య పెళ్ళి సంబందం కుదిరి తప్పి పోవడం తో అప్పటినుండి అప్పారావు దిగులు గా ఉండేవారు. కాగా బుధవారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో మేడమీదకు వెళ్లి అరగంట అయినా కిందకు రాకపోవడంతో వాళ్ళ అబ్బాయి మేడమీదకు చూడడానికి వెళ్ళాడు. అయితే అప్పారావు ఆవులను కట్టే తాడుతో మేడమీద ఉన్న శాలకు ఉరివేసుకొని ఉండడం చూసి కిందకు వచ్చి కుటుంబసభ్యులకు తెలపడంతో అప్పారావు ను వెంటనే సంగివలస ఎఎన్ హెచ్ కు తరలించారు. డాక్టర్లు అప్పారావు మృతి చెందినట్లు తెలిపారు. అప్పారావు భార్య శీర దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ హరీష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో బి.టెక్ విద్యార్థికి గాయాలు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ రోడ్డు ప్రమాదంలో బి.టెక్ చదువుతున్న విద్యార్థికి గాయాలయ్యాయనీ భీమిలి పోలీసులు తెలిపారు. . విశాఖ,మద్దిలపాలెం కెఆర్ ఎం కాలనీకి చెందిన తాండ్ర వివేక్ ఆనంద్ (18) దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ద్వితీయసంవత్సరం చదువు తున్నాడు.

అయితే మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వద్దామనీ కళాశాల వద్ద బస్సు కోసం చేస్తున్నాడు.కాగా విజయనగరం నుంచి విశాఖ వెలుతున్న క్రేన్ వివేక్ ఆనంద్ ను ఢీకొనడంతో కడుపు,ఛాతీ మీద గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే కళాశాల విధ్యార్థులు సంగివలస ఎఎన్ హెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. వివేక్ ఆనంద్ తండ్రి ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసి ఎస్.ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమునిపట్నం: విజయ భాను భీమిలి మండలం లోని చిప్పాడ సుత్తమ్మ తల్లి గుడి దగ్గర దివీస్ లేబరేటరీస్ సామాజిక బాధ్యత విభాగం ఆధ్వర్యంలో గురువారం విశాఖ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభ మయింది . పరీక్షలు నిర్వహించిన అనంతరం కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో దివీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : శ్రావణమాసం తిథి : విదియ రా. 3.16
పూర్వాభాద్ర రా. 6.45 వ.తె. 3.47ల 5.17

శుక్రవారం
01 -09 -2023

a **మేషం** :శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిధునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థినలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i**ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j**మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

# విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన



భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించకపోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చ గలవు. కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేందుకు ప్రయత్నించాలి.

మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు.

మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీర లేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అని పించి ఉండాలి. అందుకే పరమాత్మ మనకు అను గ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.

అయినా వారిలోని అశాంతిని పారదోలుకోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు.

అయినా వారిలో శాంతి లేదు. వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించి నప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనఃపూర్వకంగా భగ వంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృఎప్తి అనేది వుండదు.

తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలో చించడు, ఆయనకోసం మనమెంత తపిస్తున్నా మనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పదిమందిని పోగేసి మీమాంసలు చేయవద్దు.

సంశయాత్ములకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యాలకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి.

తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచుకుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు.

భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!

# లోకేష్ యువగళం కి రెండు వందల రోజులు భారీ ర్యాలీ

## టిడిపి ఇన్చార్జి సంధ్య రాణి




సాలూరు విజయ భాను న్యూస్ : ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం జంక్షన్, మెయిన్ రోడ్డు, డీలక్స్ సెంటర్ లో ఉన్న ఎన్టీ రామారావు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మక్కువ రోడ్ లో ర్యాలీ కోటవీధి జంక్షన్, మెంటాడివీధి వరకు భారీ ర్యాలీ నిర్వహించి పెద హరిజన పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మెంటాడి వీధి కళ్యాణ మండపంలో ఘనంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నారా లోకేష్, యువగళం యాత్రకు 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇప్పటివరకు 77 నియోజకవర్గాలు, 185 మండలాలు, 64 బహిరంగ సభలు, ముఖాముఖి సమావేశాలు రచ్చబండ సమావేశాలు ప్రత్యేక సమావేశాలు ఎన్నో ఏర్పాటు చేశారని టిడిపి పార్టీ బ్యూరో సభ్యురాలు, సాలూరు నియోజకవర్గం ఇన్చార్జి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ పి భంజ్ దేవ్ మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో 200 రోజులు పూర్తి చేసుకొని పార్టీ క్యాడర్ కి నాయకులకు, యువతరానికి స్ఫూర్తి తీసుకొచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, మహిళా మండలి అధ్యక్షురాలు వాడాడు శోభారాణి, మాజీ కౌన్సిలర్స్, పట్టణ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సాలూరు నియోజకవర్గం లో ఉన్న సాలూరు మండల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేశ్వర రావు, కార్యదర్శి మచ్చ శ్యామ్ కుమార్, ఎంపిటిసి సర్పంచులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పాచిపెంట మండలము నాయకులు పిన్నింటి ప్రసాద్, ముఖియ సూర్యనారాయణ, ఎంపీటీసీలు,సర్పంచులు, మరియు మక్కువ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ నూతన ప్రక్రియ రద్దు చేయాలి



మధురవాడ ( విజయభాను న్యూస్ ) ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న కార్డు ప్రైమ్ 2.0 రద్దు చేసి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ల కొనసాగించాలని మధురవాడ దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. గురువారం మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంతంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్ డౌన్ చేపట్టారు. అనంతరం డాక్యుమెంట్ లేఖరి లోకేష్ మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ కుటుంబాలు ఇబ్బంది కలిగించే ప్రభుత్వ కొత్త విధానాన్ని వెంటనే నిలిపివేయాలంటూ డిమాండ్ చేశారు. స్టాంప్ వెండర్లు, దస్తావేజు లేఖర్లు, వారిపై ఆధారపడిన లక్షలాది మంది కడుపు కొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాన్ని తీసుకు వచ్చి లేఖర్లను రోడ్లు పాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే తమ అభిప్రాయాన్ని మార్చుకొని పాత విధానాల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ లక్షల లేఖర్ల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మోహన్, ప్రసాద్, కిషోర్, అశా రాణి, మహేష్, మూర్తి, రమణయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డు సమస్యలపై ఎమ్మెల్యే నాగిరెడ్డి కు వినతి



గాజువాక( విజయభాను న్యూస్) : జీవీఎంసీ 87వవార్డ్ లో ఉన్న పలు సమస్యలపై వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికు గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల దేవనరెడ్డి కు గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వార్డులోని జగనన్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా(బి ల సీ ) లోన్ మంజూరు చేయాలని, అలాగే గతంలో ఇచ్చిన లోన్లు పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇప్పించాలని మెయిన్ రోడ్డు ఆధునీకరణ పనులు చేపట్టాలని, 87వ వార్డు ప్రధాన కాలువ మరమ్మత్తులు చేపట్టాలని దీర్ఘకలిక సమస్య లైనటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అవుట్లెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి సమస్యలు పరిష్కరించి, వార్డ్ ను అభివృద్ధి పదంలో నడిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ఎన్నెటి రమణ, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, కర్రి అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో వైకాపా భూ దోపిడీ దారులకు తగిన బుద్ధి చెబుతాం

## – క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్



ములగాడ( విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్రలో క్రిస్టియన్ మైనార్టీ మిషనరీ సీబీఎం , సీబీసీఎన్ సీ , సిబిఎల్ సీ చెందిన భూముల కబ్జాదారులకు త్వరలోనే తగిన బుద్ధి చెపుతామని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్ హెచ్చరించారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం 200 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా విశాఖపట్నం పార్లమెంటరీ నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఏలూరు పార్లమెంట్ పరిధిలోగల జంగారెడ్డిగూడెం చింతలపూడి నియోజవర్గంలో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు

విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్ ఉత్తరాంధ్రలో జరుగుతున్న క్రిస్టియన్ మైనార్టీ మిషనరీ సీబీఎం , సీబీసీఎన్ సీ , సిబిఎల్ సీ , భూములు అన్యాక్రాంతంమైపోతున్న భూముల్ని గూర్చి వివరాలను లోకేష్ దృష్టి కి తీసుకెళ్లారు. కాకినాడ సీబీఎం 13 ఎకరాలు, భీమిలిలో సీబీఎం స్కూల్ను ఆనుకొని ఉన్న 3.5 ఎకరాలు, అదేవిధంగా దీనిలో సీబీసీఎన్ సీ మిషనరీ భూమి 10 ఎకరాలను, అంతే కాకుండా విశాఖ నడిబొడ్డున ఉన్న హిల్ క్రిస్ట్, మిషనరీ భూములను, అమ్ముటకు హక్కుదారులు ఎవరు ఎవరికి లేకపోయినప్పటికీ, విశాఖ పార్లమెంట్ వైస్సార్సీపీ ఎంపీ గా ఉన్న ఎంవీవి సత్యనారాయణ, ఎంవీవి బిల్డర్స్ పేరట 5.6 ఎకరాల భూమిని కబ్జా చేసి సీబీసీఎన్ సీ వీటి మిషనరీ భూములను, అని తెలిసి కూడా వాటిపై నిర్మాణాలు చేపడుతున్నారని వివరిస్తూ వాటిని కబ్జా చేసినటువంటి వైస్సార్సీపీ నాయకులు పై కఠిన చర్యలు ఉండేలాగున కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ క్రిస్టియన్ మైనార్టీ పార్లమెంటు సభ్యులు అంతోని, చిన్ని, మణికుమార్, జాషువా, యెహోషువా, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగువశోభ పంచాయతీలో విస్తృతంగా పర్యటించిన ఎంపీపీ శెట్టి నీలవేణి

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్న ఎంపీపీ



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలోని ఎగువశోభ పంచాయతీ పరిధిలో ఎంపీపీ లిశెట్టి నీలవేణిలి గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా కమలాపురం జాం గుడ గ్రామంలో పర్యటించి అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అనంతరం అంగన్వాడి కేంద్ర నిర్వహణను పరిశీలించి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిసి రోడ్లు మంజూరు చేయాలని పాఠశాల, అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయాలని మరదలు నుంచి జాంగుడ వరకు రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు ఆమెను కోరారు. అనంతరం ఎగువ శోభ పంచాయతీ కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అదేవిధంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి బోరు మంజూరు చేయాలని స్థానికులు ఆమెను కోరారు. బీసుపురం గ్రామంలో నాడు నేడు ద్వారా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం నుంచి బొర్రా రహదారి వరకు జరుగుతున్న రహదారి నిర్మాణపు పనులను పరిశీలించారు. పూర్తిగా కొండల మీద నుంచి సాగే ఈ రహదారి నిర్మాణంలోనే వర్షాలకు పలుమార్లు శిథిలావస్థకు చేరుతుండడంతో పకడ్బందీగా నిర్మిస్తున్న రక్షణ గోడలను పరిశీలించారు. అదేవిధంగా సిసి రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించారు. బొర్రా రహదారి నుంచి ఎగువశోభ మీదుగా అరకు రహదారికి రింగురోడ్డు కావడం వల్ల ఈ రహదారి నిర్మాణంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి విడుదలవారీగా సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి అందిస్తానని ఆమె తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజల వద్దకే పాలన అందిస్తున్న జగన్ సర్కారుకు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కోఆప్షన్ సభ్యుడు లిషేక్ మదీనాలి సర్పంచ్ లిసింహాద్రిలి ఉన్నారు.

# స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి కాళీ పోస్టులు భర్తీ చేయాలి

## సీపీఎం జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్



అనంతగిరి, విజయభాను న్యూస్ అనంతగిరి...గురువారం ఎగువ సోభ పంచాయతీ జాముగుడ గ్రామంలో పర్యటించి అధిక ధరలు తగ్గించాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలి అని సంతకాలు సేకరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీ గాలికి వదిలేసిందని విమర్శించారు రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం పప్పు ఉప్పు మంచి నూనె నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపిందని అన్నారు అందుకే ఈ నెల 4న సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో నిరసన ధర్నా కార్యక్రమానికి నిరుద్యోగులు యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య నరాజీ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాలలో మంచి నీటి సమస్య



అనంతగిరి, విజయభాను న్యూస్ : గిరిజన గ్రామాల్లో త్రాగునీరు సమస్య వెంటాడుతూనే ఉంది మండలంలో గుమ్మకోట పంచాయతీ శంకుపర్తి గ్రామంలో ప్రజలు త్రాగునీరు నకు కటకట లాడుతున్నారు,గత వారం రోజులులో నుంచి నీరు లేక విలవిలాడుతున్న పరిస్థితి గతంలో మంచి నీరు పుష్కళంగా వచ్చేదికాని శంకుపర్తి గ్రామానికి తార్ రోడ్డు వేస్తున్నారు, తార్ రోడ్డు నిర్మాణం పనులు నిమిత్తం పైప్ లైన్ లు జెసీపీ తో తీసేడంతో మంచి నీరు లేక పక్క ఊరు సున్నాపు మామిడి నుంచి కిలోమీటర్ గ్రామం నుంచి నీరు తెస్తున్నాం.

రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డు కోసం అని పైప్ లైన్ కూడా జేసీపీ తో తవ్వేశారు కాని అ పైప్ లైన్ బిగించకపోవడంతో గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నా అధికారులు నాయకులు పట్టించు కోలేదు అధికారులు లకు ఎన్ని సార్లు మనవి చేసినా ప ట్టించు కోలేదు, ఎన్ని రోజులు ఈ ఇబ్బంది పడాలి అధికారులు వెంటనే స్పందించి మా గ్రామంనికి. త్రాగు నీరు ఇప్పించాలని వేడుకుంటున్నారు,

# రైతులకు శిక్షణా కార్యక్రమం



భీమునిపట్నం : విజయ భాను న్యూస్ భీమిలీ మండలం మజ్జివలస గ్రామ పంచాయతీ పొలంబడి లో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగంగా భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ వరి పంటలో యాజమాన్యం పద్ధతులు గురించి వివరిస్తు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించుకోవడం కొరకు ,అలాగే పొలం పరిసరాల విశ్లేషణ , మిత్ర పురుగుల సంరక్షణ ,మరియు వరి పంటలో కలుపు నివారణకు వుడ్చిన 3 రోజులో ఆక్సాదియాగ్రల్ 35 గ్రాములు. ఏకరనికి ఇసుకలో కలిపి జల్లుకోవలని తెలిపారు,అలాగే వ్యవసాయ డ్రోన్లు , నానో యూరియా మరియు వాటి ఉపయోగాలు గురించి వివరించారు..అలాగే వరి పంట వేసిన పొలాల్లో గట్లు మీద బంతి లేదా కందులు ఎర పంట గా ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. వంద శాతం రాయితీ తోకంది విత్తనాలు రైతు భరోసా కేంద్రం లో అందుబాటులో ఉన్నాయి అని వరి వేసిన ప్రతి రైతు పొలం గట్లు పైన కందులు ఎర పంటగా వేసుకోవాలని రైతులకు సూచించారు.

అలాగే వరిపోలాల్లో తూర్పు పడమర దిశగా కాలి బాటలు తీసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో భీమిలి మండల వ్యవసాయ అధికారిని బి శివ కోమలి , వి ఎ ఎ బి.రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చదువు ప్రాముఖ్యత పై వీధి నాటకాలు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ చదువుకోవడం ద్వారా సామాజిక పరిస్థితులపై అవగాహనతో పాటు జీవితాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడుతుందని వీధినాటిక ద్వారా కళాకారులు సందేశం ఇచ్చారు. భీమిలిలోని ఎస్. ఓ .ఎస్ ఆధ్వర్యంలో నగరానికి చెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు భీమిలి పరిసర ప్రాంతాల్లో చదువు ప్రాముఖ్యత “ పై వీధి నాటకాలు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళ, బుధవారాల్లో భీమిలీ మండలం రేవడి , కురపల్లి అన్నం పేట గ్రామాల్లో కళాకారులు ఈ వీధి నాటక ప్రదర్శనలు చేశారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువు ద్వారానే విజ్ఞానం పెంపొందించుకోవచ్చని నాటికలో చెప్పారు. విద్య ఎవరూ దొంగిలించని సంపద అని, విద్యను అభ్యసించడం ద్వారా ప్రపంచాన్ని అవగాహన చేసుకోవచ్చు అన్నారు. చదువుకోవటం ద్వారా తమను తాము అభివృద్ధి చేసుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి దేశాభివృద్ధికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. భీమిలి ఎస్ .ఓ. ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గరాజు ఆధ్వర్యంలో డేవిడ్ రాజు , రమణ, చందు , శ్రీకాంత్, కుమారి తదితరులు ఈ వీధి నాటికలో నటిస్తున్నారు. స్థానిక యానిమేటర్లు జానకి, శ్యామల సహకారం అందించారు

# ఇక స్కాటెగ్జిట్...?


బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందో ళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.

ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వెళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్స్‌లర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్‌ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.


2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.



# గుండెలో మంట, ఎసిడిటి నివారణకు మార్గాలు


ప్రస్తుత రోజుల్లో వయస్సుతో పనిలేకుండా హఠాత్తుగా వచ్చే అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. అందులో గుండెకు సంబంధించిన సమస్యలే అధికం. గుండెల్లో మంట అనేక కారణాల వలన కలుగవచ్చు ప్రాథమిక నిర్ధారణ అదనపు చిహ్నాలు, లక్షణాలమీద ఆధారపడి ఉంటుంది. గుండె మంట వలన వచ్చే చాతీ నొప్పి 'మండే' అనుభూతిని కలిగిఉంటుంది. బాగా వేయించిన ఆహారాలు అనేక సమస్యలు తెస్తాయి. వాటిలో గుండె మంట ఒకటి. తరచుగా వేపుడు ఆహారాలు తింటే ఛాతీలో కిందిభాగంలో మంట వస్తుంది. అది పొట్టకు కూడా వ్యాపిస్తుంది. దీనినే గుండెమంట అంటారు. గుండె మంట తరచుగా వస్తూంటే, సమస్యలు ఎక్కువవుతాయి. అటువంటి సమస్యలు రాకుండా వేపుడు ఆహారాలు తగ్గించి, ఉడికించిన ఆహారం తినాలి. ఇది సాధారణంగా రాత్రి భోజనం తరువాత వస్తూ వుంటుంది. ఈ మంట పడుకున్నప్పుడు కానీ, వంగినప్పుడు కానీ ఎక్కువవుతుంది. ఇది గర్భవతి మహిళలలో కూడా సాధారణంగా వస్తూంటుంది. ఇది ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడంవలన, లేదా కొన్ని మసాలాలు, అధిక క్రొవ్వు శాతం లేదా అధిక ఆమ్ల శాతం కల ప్రత్యేక ఆహారపదార్థాలను తీసుకోవడంవలన కూడా వస్తుంది. ఒకవేళ చాతీ నొప్పి గుండెల్లో మంటగా నిర్ధారించబడితే అపుడు దానిని నిర్ధారించుకోవడం కోసం మరి కొన్ని పరీక్షలకు వెళ్ళవలసి ఉంటుంది. గుండెల్లో మంట లేదా చాతీ నొప్పి తిన్నా లేదా త్రాగిన తరువాత మింగడానికి ఇబ్బంది పడుతూవుంటే ఇది ఆహార గొట్టపు అసౌకర్యాన్ని సూచిస్తుంది. పైరోసిస్ లేదా ఆమ్ల అజీర్ణం గా పిలువబడే గుండెలో మంట అనేది గుండెలో, ఛాతి ఎముకకి సరిగ్గా వెనుక లేదా ఎపిగాస్ట్రియంలో మండే అనుభూతి వంటిది. ఈ నొప్పి తరచుగా ఛాతిలో మొదలయి మెడ, గొంతు, లేదా దవడ వైపుకి ప్రాకుతుంది. గుండెల్లో మంట సాధారణంగా గ్యాస్ట్రిక్ ఆమ్ల చర్యలతో కలిసి ఉంటుంది, ఇది గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి ప్రధాన లక్షణం. అలాగే ఇది ఇషేమిక్ గుండె జబ్బు యొక్క లక్షణం కూడా, అందుకే చివరకు చెప్పాలంటే గుండెల్లో మంట ఒక్కొక్కపుడు ప్రాథమికంగా తప్పుడు వ్యాధి నిర్ధారణకి కూడా దారితీస్తుంది. ఛాతీలో మంట పుడితే ఇది గుండెనొప్పి కావచ్చుననే సందేహాలతో సతమతమయ్యే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఈ రెంటికీ తేడా తెలియక గాభరాతో ఇసిజి చేయించుకునే వారూ ఉన్నారు. ఈ బిజీలైఫ్‌లో ఒత్తిడి చాలా ఉంటోంది. దీనివల్ల వచ్చేదే ఛాతీలో మంట, గ్యాస్ట్రిక్ మరియు జీర్ణ వ్యవస్థ స్తంభింపచేస్తుంది. దీనికి సంబంధించి పూర్తిగా తెలిస్తే తగ్గించుకోవడం పెద్ద సమస్య కాదు. దీనికోసం కంగారుపడి డాక్టరు దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంట్లోనే అందుబాటులో ఉండే వస్తువులతోనే ఛాతిలో మంటను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు కొబ్బరి నీళ్ళు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఉత్తేజాన్ని ఇస్తుంది. గుండె మంటను తగ్గిస్తుంది. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణంగా ఈ సమస్యలను నివారించడానికి బొప్పాయి, అరటి, అలోవెరా జ్యూస్, మరియు కొన్ని ఆర్గాన్స్ బాగా సహాయం చేస్తాయి. అలాగే క్యాల్షియం రిచ్ ఫుడ్స్ కూడా హార్ట్ బర్న్ తగ్గిస్తాయి. మరి హార్ట్ బర్నింగ్ ను తగ్గించే మరికొన్ని ఆహారాలను ఉపయోగించి చూడండి. అప్పటికీ తగ్గకపోతే డాక్టరును సంప్రదించండి.



**ఆరెంజ్:** మీరు తినేటటువంటి ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఆరెంజ్, ఆపిల్స్, ద్రాక్ష, ఆప్రికాట్, లెమన్, రాస్ బెర్రీ మరియు స్ట్రాబెర్రీ అధికంగా తీసుకోవాలి. ఇవి హార్ట్ బర్నింగ్ ను తగ్గిస్తాయి. ఆరెంజ్ లో అసిటిక్ ఆమ్లం అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. దాంతో ఛాతీలో మంటను తగ్గిస్తుంది.



**సీఫుడ్స్:** సీఫుడ్స్ ముఖ్యంగా చేపల్లో టోరిన్ అధికంగా ఉండి గ్యాస్ట్రిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది.



***సోంపు గింజలు:*** కప్పు నీటిలో సోంపుగింజలు వేసి ఉడికించి రాత్రంతా వాటిని అలాగే ఉంచి, తెల్లవారి గింజలను వడకట్టి ముఖం కడుక్కున్న వెంటనే ఆ నీటిని తేనెతో కలిపి తీసుకోవాలి. ఎసిడిటీని తగ్గించుకోవడానికి ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.



**బెల్లం:** భోజనం చేసిన వెంటనే చిన్న బెల్లం ముక్కను బుగ్గలో ఉంచుకొని నెమ్మదిగా ఆ రసాన్ని మింగాలి. కడుపులో ఎసిడిటీని తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.



**అలోవెరా జ్యూస్:** చాల పరిశోధనల ప్రకారం, గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి అలోవెరా బాగా సహాయపడుతుంది.

అలో వెరాలో విటమిన్ ఎ, బి1, బి2, బి3, సి మరియు ఇ వంటి విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెల్లో మంటను తగ్గిస్తుంది.



**లికోరైస్:** ఈ మూలికలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల ఇది గుండెలో మంటను తగ్గించే సమర్థ వంతమైన మందుగా పనిచే స్తుంది. లికోరైస్ కొలెస్ట్రాల్ తిరిగి ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. గాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడకుండా నివారిస్తుంది.



## హార్మోనుల అసమతుల్యతను గుర్తించడం ఎలా...?

ప్రస్తుత కాలంలో హార్మోనల్ ఇంబ్యాలెన్స్ అనేది సర్వ సాధారణంగా మారింది. అందుకు ముఖ్య కారణం ఒత్తిడితో కూడిన జీవన శైలి మరియు తీసుకొనే అనారోగ్యకరమైన ఆహారం. దాంతో శరీరంలో హార్మోనల్ అసమతుల్యత ఏర్పడి అనేక సమస్యలకు దారి తీస్తుంది. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల పురుషుల కంటే స్త్రీలకే ఎక్కువ సమస్యల ఎవురౌతుంటాయి. ముఖ్యంగా మనిషి జీవించడానికి శ్వాస ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండడానికి హార్మోనులు కూడా అంతే ముఖ్యం. గర్భాశయంలో పిండంగా ఏర్పడినప్పటి నుంచి మనిషి జీవించి ఉన్నంత వరకు శరీరం మీద హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఈ హార్మోన్‌లు ఎక్సోక్రైన్, ఎండోక్రైన్ అని రెండు రకాలు. ఎక్సోక్రైన్ గ్రంథులు విడుదల చేసే స్రావాలు నాళాల ద్వారా స్రవిస్తాయి. ఎండ్రోక్రైన్ గ్రంథులకు నాళాలు ఉండవు, వీటి నుంచి వెలువడిన హార్లోన్లు రక్తంలో కలసి శరీరమంతా వ్యాపిస్తాయి. ఎక్సోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలుగా స్వేదగ్రంథులు, కాలేయాన్ని చెప్పవచ్చు. కాలేయం, క్లోమం జీర్ణరసాలను ఉత్పత్తి చేస్తాయి. పిట్యుటరీ గ్రంథి, థైరాయిడ్ గ్రంథి, పారాథైరాయిడ్, ఎడ్రినల్ గ్రంథులు ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. మగవారిలో వృషణాలు, స్త్రీలలో అండాశయాలు కూడా ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. హార్మోనులు తగినంత విడుదల కావాలి. అవసరానికి మించి విడుదలైనా, తక్కువగా విడుదలైనా దుష్పరిణామాలు కలుగుతాయి. హార్మోన్ల విధులు: హార్మోన్లు మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయి జీవప్రక్రియ, శరీర నియంత్రణ, సంతానోత్పత్తి, వయసుకు తగిన మార్పులు, శారీరక విధులు ఆలోచన, ఆవేశం, సెక్స్ హార్మోన్‌ల వల్లనే కలుగుతాయి శరీరంలో గ్లూకోజ్ నియంత్రణ ఇన్సులిన్ పాత్ర హార్మోనుల అసమతుల్యత వల్ల ఏర్పడే సమస్యలు: థైరాయిడ్‌లోపం కారణంగా పిల్లల్లో మతిమరుపు, బరువు పెరగడం, జుట్టురాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని హైపోథైరాయిడిజమ్ అంటారు. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు, మొటిమలు, ఎదుగుదలలోపం, అతి బరువు, అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు ఉంటాయి. మగపిల్లల్లో మొటిమలు, ఛాతీ ఎక్కువగా ఉండడం, జుట్టురాలడం, మీసాలు, గడ్డాలు రావడంలో లోపాలు హార్మోన్‌ల వల్ల వచ్చే సమస్యలే. అలాగే గ్రోత్ హార్మోన్ ఎక్కువ తక్కువలు కూడా పొడవు పెరగడం మీద ప్రభావం చూపిస్తాయి. నిదానంగా పెరగడాన్ని డ్వార్ఫిజమ్, వయసుకు మించి పెరగడాన్ని జైగాంటిజమ్ అంటారు.

మహిళల్లో సంతానసాఫల్య సమస్యలు, బరువు పెరగడం, అవాంఛితరోమాలు, అండాశయంలో తిత్తులు, హైపర్‌థైరాయిడ్, కుషింగ్ వ్యాధి, మెనోపాజ్ దశలో సమస్యలు, మగవారిలో వీర్యకణాలు తక్కువగా ఉండడం, సెక్స్ సమస్యలు వంటివన్నీ హార్మోన్ తేడాల వల్ల వచ్చే సమస్యలు. ఈ విధంగా హార్మోన్‌లు పుట్టినప్పటి నుంచి చివరివరకు మానవశరీరంలో అమోఘమైన పాత్రను పోషిస్తాయి. మరి మనలో హార్మోనుల ఎక్కువ తక్కువ (హార్మోనుల అసమతుల్యత)ఉందనే తెలుసుకోవడానికి కొన్ని లక్షణాలు క్రింది విధంగా...

**వేడిగా ఆవిర్లు** : సడెన్ గా మీ శరీరం నుండి లేదా చెవుల ద్వారా వేడి గాలులు వస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ లక్షణం మీరు మోనోపాజ్ దశ చేరుకోబోతున్నట్లు కూడా తెలిపే లక్షణమే. హార్మోనుల అసమతుల్యత వల్ల కూడా మీలో ఈ సమస్య ఎదురు కావచ్చు. **సడెన్‌గా బరువు పెరగడం**: మీరు రెగ్యులర్ గా వ్యాయామం చేయకపోయినా.. సరిగా భోజనం చేయకపోయినా..కూడా మీరు బరువు పెరుగుతుంటారు. ఇది కూడా హార్మోణుల అసమతుల్యత వల్లే అని గ్రహించాలి.

**రుతుక్రమంలో తేడాలు** : ఫీమేల్ హార్మోనుల వల్లే స్త్రీలో ప్రతి నెలా రుతుక్రమం వస్తుంటుంది. కాబట్టి శరీరంలో ఏదైనా హార్మోనుల అసమతుల్యత వల్ల రుతుక్రమంలో కూడా తేడాలు ఏర్పడుతాయి. రుతక్రమం చాలా ఆలస్యంగా రావడం లేదా లేదా అనుకున్న డేట్ కంటే ముందుగా అయిపోవడం జరుగుతుంది.



**చెమటలు** : హార్మోనుల తేడా వల్ల మీలో అధిక చెమటలు..వేడి కలగడానికి కారణం అవుతుంది.

హార్మోనులు మార్పు చెందడం వల్ల మీరు అధిక చెమటలు మరియు అలసటకు కారణం అవుతుంది.

**చీకాకు**: మహిళలు మరియు వారి మానసిక ఆందోళన మీద చాలా జోకులే ఉన్నాయి. అయితే , అవి తమాషా కాదు డిప్రెషన్ మరియు శరీరంలో ఉష్ణోగ్రతలో మార్పులు ఇవన్నీ చాలా సాధారణంగా ఏర్పడుతుంటాయి. అందుకు కారణం హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్

**లైంగిక జీవితం మీద అనాసక్తత**: మీరు ఎప్పుడైతే వేడి ఆవిర్లకు గురిఅవుతున్నారో మరియు మీరు ఎటువంటి కారణం లేకుండా విసుగు చెందుతున్నా..ఖచ్చితంగా మీ లైంగిక జీవితం మీద ప్రభావం చూపుతుంది.

**సంతాన లోపం:** సంతానం కలగకపోవడం. కొంత కాలంగా గర్భధారణకోసం ప్రయత్నం చేస్తున్నా సంతాన కలగకపోవడం, అప్పుడు మీరు ఖచ్చితంగా హార్మోనల్ టెస్ట్ చేయించుకోవడం దానికి తగ్గవిధంగా డైయట్ ను ఫాలో అవడం చాలా అవసరం.

**జుట్టు ఊడిపోవడం:** హార్మోనుల వల్ల హెయిర్ గ్రోత్ ఉంటుంది . మీకు హై హార్మోనల్ స్థాయిలు ఉన్నప్పుడు, మీ హెయిర్ గ్రోత్ చాలా వేగవంతంగా..మందగా పొడవుగా పెరుగుతాయి. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల మీ జుట్టు చాలా వరకూ నష్టపోవాల్సి ఉంటుంది.

**తల దిమ్మగా ఉండటం:** హార్మోనులు మీ శరీరంలో ప్రతి అవయవానికి చేరే రక్తంలో మిళితమై ఉంటుంది కాబట్టి, హార్మోనులు మీ శరీరంలో ప్రతి భాగం ప్రభావితం అవుతుంది. హార్మోనులు అసమతుల్యత వల్ల మీ చురుకైన మెమరీ విఫలమైతే మీరు మతిమరుపుకు దారితీస్తుంది.

# సీఓపిడి తో జాగ్రత

### ఆస్థమా, అలర్జీ, బ్రాంకైటిస్

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారైకైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాదితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటారు. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటారు

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళి సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

# మాతృ మరణాలను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి.

## – పిల్లలకు శత శాతం వ్యాక్సినేషన్ అందేలా చూడాలి

## –జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జిల్లాలో మాతృ మరణాలను తగ్గించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మరియు కమిటీ సభ్యులతో మాతృ మరియు శిశు మరణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో శ్రీకాంత్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో జరిగిన 1 మాతృ మరణం, ములగాడ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో జరిగిన 1 మాతృ మరణం మరియు చేపలుప్పాడ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలో జరిగిన 1 మాతృ మరణం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో జరిగిన ఒక శిశు మరణం మరియు ఆర్.తాళ్లవలస ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో జరిగిన ఒక శిశు మరణం ల పై సమీక్ష నిర్వహించారు. ఏ కారణాలతో మాతృ మరణాలు సంభవించాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు ఏ.ఎన్.ఎం లతో చర్చించి, గర్భిణీ స్త్రీగా నమోదు అయినప్పటి నుండి ప్రసవించే వరకు, ప్రసవానంతర సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సురక్షితమైన కాన్పుల కొరకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భం దాల్చిన వెంటనే ఎ ఎన్ ఎంలు విధిగా రిజిస్ట్రేషన్లు చేయించాలని తెలిపారు.

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గర్భిణీలను గుర్తించి, వారు ఆసుపత్రులకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పౌష్టిక ఆహారంపై నిరక్షరాస్య మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.

# భారత దేశంలో వయోవృద్ధులు-సంక్షేమంపై పుస్తకం ఆవిష్కరణ




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ పర్ సోషల్ ఎక్స్‌క్లూజన్, ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో ప్రచురించిన పరిశోధన పత్రాలతో కూడిన ప్రత్యేక సంచికను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. దేశంలో వృద్ధులు గౌరవప్రదంగా జీవినం సాగిస్తున్నారా, సామాజిక, ఆర్ధిక, ఆరోగ్య ఇతర అంశాలు వారికి చేరువవుతున్నాయా అనే అంశాలను భాగం చేస్తూ రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వచ్చిన 23 పరిశోధన పత్రాల సంకలనంగా ' ఎల్డర్లీ పర్సన్స్ ఇన్ ఇండియా–సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ వెల్ఫేర్' పుస్తకాన్ని తీర్చిదిద్దారు.

సెంటర్ ఆధ్వర్యంలో విశాఖలోని వివిధ మురికివాడల్లో ప్రత్యేకంగా 'ఓల్డ్‌ఏజ్ పెన్షన్స్ అండ్ సోషల్ ఇంక్లూజన్ ఆఫ్ ది ఎల్డర్లీ–ఏ స్టడీ ఆఫ్ ది స్లమ్స్ ఆఫ్ విశాఖపట్నం సిటీ' అంశంపై ఒక అధ్యయనం నిర్వహించారు.

దీనిలో భాగంగా 87 శాతం మంది వృద్ధులు వృద్ధాప్య పెన్షన్ తమకు ఉపయుక్తంగా నిలుస్తోందని, సామాజికంగా తమకు గుర్తింపు లభిస్తోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 83.5 శాతం మంది ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పెన్షన్ పెంపు తమకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని తెలిపారు. సర్వే నివేదికను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో విడుదల చేసారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.సుబ్బారావు, విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు, కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఉపాధ్యాయురాలిని సన్మానించిన నగర మేయర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న ఉపాధ్యాయిని హేమావతి అభినందనీయురాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో జరిగిన మాధవధార ఉన్నత పాఠశాల, తెలుగు ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న తెలుగు భాష సేవ పురష్కర గ్రహీత అప్పర భుక్త హైమావాటిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160 సంవత్సరాల జయంతి ఉత్సవాలు సందర్భంగా త్వేలుగు భాష కొరకు విశేష కృషి చేస్తున్న హైమావతిని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 29న తేదీన తెలుగు భాషా సేవా పురస్కారం ఇచ్చిందన్నారు అన్ని భాషల్లో తెలుగు భాష ప్రత్యేకమని, ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ తెలుగు భాష పై ఎన్నో రచనలు చేశారని, విద్యార్థులకు తెలుగు భాష యొక్క విలువలను నేర్పి వారిలో తెలుగు భాష పై మక్కువ పెంచారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సన్ ఫార్మా గ్లోబల్ హెడ్ గీతం సందర్శన



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో ఒకటైన సన్ ఫార్మా రీసెర్చి సెంటర్ గ్లోబల్ హెడ్ డాక్టర్ పల్లె వెంకట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, సైన్స్కోర్సుల డీన్ ప్రొఫెసర్ కృష్ణ, ఫ్యాకల్టీ డవలప్ మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ, రసాయన శాస్త్రవిభాగం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసరావులతో సమావేశం అయ్యారు.

అనంతరం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఔషధ పరిశోధనలలో వస్తున్న మార్పులు, నూతన ఔషధాల అన్వేషణలో కొత్త పద్దతులను ఆయన వివరించారు. గీతం విద్యార్థులకు తమ ఔషధ సంస్థలో ఇంటర్న్ షిప్ లతో పాటు వివిధ విభాగాలలో ఉద్యోగ అవకాశాలపై ప్రాధన్యత ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. గీతంలో పరిశోధనలను, ప్రయోగ శాలల ఆధునికీకరణను వైస్ ఛాన్సలర్ వివరించారు.

# అమ్మవారిని నేరుగా దర్శించుకుని అన్ని రకాల అభిషేకాలకు అవకాశం

## – కనకమహాలక్ష్మి ఆలయ ఈఓ శిరీషకు ఘనసన్మానం





పూర్ణ మార్కెట్ (విజయభాను న్యూస్): సుమారు మూడేళ్ళ తరువాత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి భక్తులు స్వయంగా అర్చనలు చేసుకునే అవకాశం కల్పించిన దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీషకు బురుజుజుపేటలోని భక్తులతో పాటు శ్రీ కనకమహాలక్ష్మి చిల్లర వర్తక సంఘం ఘనంగా సన్మానించింది. జంధ్యాల పౌర్ణమి, రాఖీ పండుగ సందర్భంగా గురువారం మధ్యాహ్నం దేవస్థానం కార్యాలయంలో స్థానికులు శిరీషను శాలువా,పూలమాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ శ్రావణమాసం నుండి భక్తులు శ్రీ అమ్మవారిని నేరుగా దర్శించుకోవడంతోపాటు అన్ని రకాల అభిషేకాలు స్వయంగా జరుపుకునే అవకాశం కల్పించడంతో దేవస్థానంను భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి కనిపిస్తోంది. ఈ సందర్భంగా స్థానిక భక్తురాలు ఎస్. కస్తూరి మాట్లాడుతూ శ్రీ అమ్మవారికి భక్తులు స్వయంగా అర్చనలు చేసుకొనే అవకాశం కల్పించడంతో భక్తుల సంఖ్య పెరిగిందని ఇందుకు ఈఓ శిరీష ప్రధాన పాత్ర పోషించిన నేపథ్యంలోనే ఆమెను తామంతా గౌరవించుకున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు చిల్లర వర్తక సంఘం ప్రతినిధులు ఎస్. కస్తూరి,ఇ. లక్ష్మి, తులసీరత్నం, ఎస్. కనకమహాలక్ష్మి, కె.వెంకటరత్నం, కె.మహాలక్ష్మి, ఇ.కామేశ్వరి, బి వెంకటలక్ష్మి, కె. లీలావతి,కె.కస్తూరి, ఎం సురేష్ కొమ్మూరి సంజీవరావు మరియు దేవస్థానం ఏఈఓ కోన తిరుమలేశ్వరరావు,వేద పండితులు ఘనాపాటి, అర్చకులు శేషు పాల్గొన్నారు.

# రైల్వే బోర్డు తొలి మహిళా సీఈవోగా జయావర్మ సిన్హా

దిల్లీ: రైల్వే బోర్డు సీఈవో, ఛైర్‌పర్సన్‌గా జయావర్మ సిన్హా ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆమె నియామకానికి 'కేబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. ఈ బాధ్యతలు చేపట్టనున్న తొలి మహిళా అధికారి జయావర్మనే కావడం విశేషం. ఇండియన్ రైల్వే మేనేజిమెంట్ సర్వీసెస్ అధికారిణి అయిన జయావర్మ.. ప్రస్తుతం రైల్వే బోర్డు సభ్యురాలిగా (ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) ఉన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 2024 ఆగస్టు 31 వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు సీఈవో బాధ్యతల్లో కొనసాగనున్నారు. నేటి వరకు రైల్వే బోర్డు సీఈవోగా అనిల్ కుమార్ లాహోటీ కొనసాగారు.

అలహాబాద్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అయిన జయావర్మ.. 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌లో చేరారు. ఉత్తర, ఆగ్నేయ, తూర్పు రైల్వే జోన్‌లలో ఆయా హోదాల్లో విధులు నిర్వహించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా నాలుగేళ్లపాటు పనిచేశారు. ఆ సమయంలోనే కోల్‌కతా నుంచి ఢాకాకు 'మైత్రీ ఎక్స్‌ప్రెస్' ప్రారంభమైంది. జూన్‌లో ఒడిశాలో చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాదానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని వివరించడం ద్వారా జయావర్మ మీడియాలో నిలిచారు.

# చెరువుల ఆధునికరణకు ప్రణాళికలు

## – జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ





విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగర పరిధిలోని చెరువుల ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ తెలిపారు. గురువారం ఆయన 6వ జోన్ పరిధిలోని అక్కిరెడ్డిపాలెం, చిన్నగంట్యాడ, లంకెలపాలెం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు నగరంలో చెరువులను ఆధునికరించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, చెరువుకు నీరు చేరే కాలువలకు అడ్డంకులు లేకుండా పూడికులు తొలగించాలని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ప్రహరీ, పచ్చదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు ఆహ్లాదం కల్గించే విధంగా చెరువులు తీర్చిదిద్దుతామన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ సింహాచలం, పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు, రవి, కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాదరావు, ఏసీపి మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి విజయానికి తొలిమెట్టు

## - సివిల్ జడ్జిగా ఎంపికైన వివేక్ వర్ధన్ కు రొంగలి జగన్నాథం అభినందనలు



మురళీనగర్ (విజయభాను న్యూస్): సివిల్ జడ్జిగా ఎంపికైన పొడిపిరెడ్డి వివేక్ వర్ధన్ కు వైయస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం అభినందనలు తెలిపారు. గురువారం మురళీ నగర్ లోని తన నివాసంలో పొడిపిరెడ్డి వివేక్ వర్ధన్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ఓటమి అనేది భవిష్యత్తు విజయానికి తొలిమెట్టు అని.. నీ జీవితమే యువతకు ఆదర్శం కావాలని కొనియాడారు. సివిల్ జడ్జి పరీక్షల్లో రెండు పర్యాయాలు అర్హత సాధించిక పోయినా..ఎక్కడా లక్ష్యాన్ని మరవకుండా.. పట్టుదలతో మూడో సారి సివిల్ జడ్జి పరీక్షలో అర్హత సాధించావని జగన్నాథం కొనియాడారు.

విజయనగరం జిల్లా ఎస్. కోట మండలం కొట్టాం గ్రామం కు చెందిన విశ్రాంతి పోర్ట్ ఉద్యోగి పి.వి.అర్ మూర్తి కుమారుడు వివేక్ వర్ధన్ సబ్బవరం దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ నుంచి 2019 లో న్యాయవాది పట్టా పొందారు. హైకోర్టు నిర్వహించిన సివిల్ జడ్జి పరీక్షల్లో అర్హత సాధించిన విషయం తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com